## క్లుప్తంగా

### కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

**ముండ్లమూరు:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై గ్రామాల్లో ప్రజలను చైతన్యం చేయాలని ఎంపీడీఓ హనుమంతరావు అన్నారు. ఈదర, భీమవరంలో శుక్రవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన పథకం ద్వారా గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ముందుగా ప్రధాన మంత్రి ప్రసంగాన్ని ప్రజలకు వినిపించారు. సర్పంచ్‌లు వంగల పద్మావతి శ్రీనివాసరెడ్డి, అనమలమూరి సుజాత, ఈఓఆర్డీ శ్రీదేవి, ఏపీఎం హనుమంతరావు, ఏఈ హనుమంతరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు

**తాళ్లూరు (ముండ్లమూరు):** మండలంలోని ఎరువుల దుకాణం దారులు అనధికారికంగా ఎరువులు విక్రయించి రైతులను మోసం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఏఓ ప్రసాదరావు హెచ్చరించారు. లక్కవరం రైతు మిత్ర ఏజెన్సీ షాపును శుక్రవారం తనిఖీ చేశారు. ఎరువు శాంపిల్స్ తీసుకొని నాణ్యతా ప్రమాణాల నిమిత్తం రీజినల్ కోడింగ్ సెంటర్ అమరావతికి పంపిస్తామని చెప్పారు. వీఏఏ నాగరాజు ఉన్నారు.

### ఘనంగా వెంకటయ్య తాత ఆరాధన

**దొనకొండ:** మండలంలోని ఇండ్లచెరువులో వెంకటయ్య తాత ఆరాధన గురు, శుక్రవారాల్లో ఘనంగా నిర్వహించారు. తాత చిత్రపటాన్ని తప్పెట్లు, తాళాలతో పురవీధుల్లో ఊరేగించారు. ఉదయం నుంచి భక్తులు తలంటి స్నానాలు చేసి పొంగళ్లు సమర్పించారు. తమ కోరికలు నెరవేరాలని, తమ పిల్లా పాపలు, వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఏడాది కార్తీక మాసంలో పౌర్ణమి వెళ్ళే మూడో రోజు తాతకు మొక్కులు తీర్చుకుని ఆరాధన చేస్తారు. తాత పూర్వీకులు నైవేద్యాలు సమర్పించి భోజనాలు ఏర్పాటు చేశారు. రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

### అర్హులందరికీ గ్యాస్ కనెక్షన్‌లు

**తాళ్లూరు (ముండ్లమూరు):** ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా తెల్ల రేషన్‌కార్డు గల ప్రతి ఒక్కరికీ ఉచితంగా గ్యాస్ కనెక్షన్ ఇస్తామని తహసీల్దార్ కేవీ ప్రసాద్ తెలిపారు. స్థానిక శ్రీమంగా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ వారి ఆధ్వర్యంలో శుక్రవారం 30 మంది లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్‌లు అందజేశారు. అర్హతగల తెల్ల రేషన్ కార్డు దారులు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి గ్యాస్ సిలిండర్, స్టౌ, అందుకు అవసరమైన అన్ని వస్తువులు అందజేస్తామని చెప్పారు. నిర్వాహకులు శ్రీధర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

### పన్ను వసూళ్లపై దృష్టి పెట్టండి

**ముండ్లమూరు:** మండలంలో పెండింగ్ విద్యుత్ బకాయిలపై సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని విద్యుత్‌శాఖ దర్శి డివిజన్ డీఈ కె. పిచ్చయ్య తెలిపారు. స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద శుక్రవారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు, ఇళ్లు, వ్యవసాయ బకాయిలు సుమారు 70 లక్షలు పెండింగ్ ఉన్నాయని తెలిపారు. వాటి వసూళ్లకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. గ్రామాల్లో పని చేయని విద్యుత్ మీటర్లను గుర్తించి వాటి స్థానంలో నూతన మీటర్లను ఏర్పాటు చేయాని తెలిపారు. అక్రమవిద్యుత్ వాడకం వినియోగదారులపై కేసులు నమోదు చేయాలన్నారు. ఇన్‌చార్జ్ ఏఈ ఎస్ వీరబ్రహ్మం, లైన్‌మెన్‌లు ఆంజనేయులు, కోటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

### క్రిస్మస్ తారల సందడి

**దొనకొండ:** క్రిస్మస్ సందర్భంగా మండలంలోని పోలేపల్లి ఎస్సీకాలనీలో ఎంపీటీసీ యద్దనపూడి జాన్‌మార్క్ ఆధ్వర్యంలో క్రిస్మస్ స్టార్‌ను గురువారం రాత్రి యువకులు ఏర్పాటు చేశారు. ప్రత్యేక ప్రార్థనలు చేసి కేకు కట్ చేసి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. సర్పంచ్ యద్దనపూడి జాన్ ప్రకాష్, జెడ్పీటీసీ మురికిపూడి సుధాకర్, సంఘ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

### కార్గో వినియోగదారులకు లక్కీ డ్రా

**పొదిలి:** ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో కార్గో రవాణా సేవలు ఉపయోగించుకుంటున్న వినియోగదారుల పేరున శుక్రవారం లక్కీ డ్రా తీశారు. డిపోలో ఆర్టీసీ డీఎం సుందరరావు ప్రయాణికులు, యూనియన్ నాయకుల సమక్షంలో మూడు చీటీలు డ్రా తీశారు. పొదిలికి చెందిన పి.యోహాను, డి.బాబు, వి.మురళి లక్కీ డ్రాలో ఎంపికై బహుమతులు గెలుపొందారు. డిపోకు చెందిన కండక్టర్ షహానా మస్తాన్(ఒంగోలు) ఈ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఎఫ్ నాగరాజు, సీఐ ధనలక్ష్మి, ఎస్‌టిఐ ధనమ్మ, యూనియన్ నాయకులు కాశిరెడ్డి, షరీఫా, సుబ్బయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

### ఘనంగా నాసరయ్య స్వామి ఆరాధన

**త్రిపురాంతకం:** నాసరయ్య స్వామి వారి ఆరాధన మహోత్సవాలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. త్రిపురాంతకంలోని నాసరయ్య స్వామి వారి మఠం వద్ద ప్రతి సంవత్సరం కార్తీక మాసం పౌర్ణమి వెళ్లిన పంచమి రోజున ఉత్సవాలను భక్తులు వైభవంగా నిర్వహిస్తారు. అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# ప్రజల మన్ననలు పొందిన జగనన్న


రేగుమానిపల్లిలో సంక్షేమ పట్టికను ఆవిష్కరిస్తున్న ఉడుముల


తోకపల్లిలో పట్టికను ఆవిష్కరిస్తున్న పార్టీ కన్వీనర్, ఎంపీపీ, జెడ్పీటీసీ


మాధవరంలో బోర్డు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

**దొనకొండ:** ప్రజల మన్ననలను పొందితే వారిని ఎప్పటికీ మరచిపోరని అలాంటి వారిలో జగనన్న ఒకరని జేసీఎస్ కన్వీనర్ గుంటు పోలయ్య అన్నారు. వద్దిపాడు సచివాలయం పరిధిలో సర్పంచ్ నూనె సరోజ అధ్యక్షతన శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, ఈఓఆర్డీ వైఈడీ ప్రసాద్, సచివాలయం కన్వీనర్లు పొన్నెబోయిన మూర్తెయ్య, నూనె రామచంద్రారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

**కంభం:** ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ శుక్రవారం కంభం-2 సచివాలయం పరిధిలో కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, సర్పంచ్ పల్నాటి బోడయ్య, జెడ్పీటీసి సభ్యురాలు కొత్తపల్లి జ్యోతి, వైస్ ఎంపీపీ రామ్మూర్తి, ఉపసర్పంచి సయ్యద్ ఖాసిం, కోఆప్షన్ సభ్యుడు సలీం, ఎంపీటీసీలు రఫి, నాగరాజు, పార్టీ నాయకులు చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, హుస్సేన్‌బాష, తెల్లక్రిష్టారెడ్డి, ఆరిఫ్, రసూల్, హజరత్ గూడెంలో సర్పంచ్ మహబూబ్ పీరా, వైస్ ఎంపీపీ హసీన, వెంకటరామిరెడ్డి, మురళి, డిష్ బాబు పాల్గొన్నారు.

**తాళ్లూరు (ముండ్లమూరు):** మాధవరంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, సర్పంచ్ తాటికొండ రేణుక నిర్వహించారు. జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, తూము వెంకటసుబ్బారెడ్డి, కరిముల్లా, యాడిక యలమందారెడ్డి, కుమ్మిత జయరామిరెడ్డి, భాస్కరరెడ్డి, జయరాంరెడ్డి, కటకం శ్రీనివాసరావు, దేవదానం, ఎంపీడీఓ కె. యుగకీర్తి పాల్గొన్నారు.

**బేస్తవారిపేట:** మండలంలోని మోక్షగుండంలో వై ఏపీ నీడ్స్ జగనన్న కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కొండా రఘునాథ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఆవుల చిన్నకోటారెడ్డి, ఆవుల కోటేశ్వరరెడ్డి, ఏడుకొండలు, నారాయణరెడ్డి, శివారెడ్డి, రంగారెడ్డి, రవిశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

**పెద్దదోర్నాల:** ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి తోనే పేదల జీవితాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సచివాలయం 2 పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు గంటా వెంకట రమణారెడ్డి పథకాల వివరాలను ప్రజలకు వివరించారు. ఎంపీడీఓ నాసర్‌రెడ్డి, ఎంపీపీ గుమ్మా పద్మజ, సర్పంచ్ చిత్తూరి హారిక, దర్శనం నాగయ్య, వెన్నా కాశిరెడ్డి, వహాబ్‌ఖాన్, యక్కంటి మల్లారెడ్డి, లాలునాయక్, దూదేకుల రసూల్, బొగ్గరపు రమేష్, పరుచూరి శీతారామయ్య, వెంకట్రామయ్య, వెన్నా వెంకిరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ వెన్నా బ్రహ్మానందరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి పంచాయతీ కార్యదర్శి మోహనరావు పాల్గొన్నారు. అనంతరం మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్ ఇంట్లో పల్లె నిద్ర కార్యక్రమాన్ని చేపట్టారు. సమావేశానికి ప్రజలు భారీగా హాజరయ్యారు.

**పెద్దారవీడు:** తోకపల్లి గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలనే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ ఏర్వ చలమారెడ్డి, సర్పంచ్ జిల్లెల మల్లీశ్వరి, ఎంపీటీసీ ఉప్పలపాటి భాగ్యరేఖ, సచివాలయ మండల కన్వీనర్ ఏర్వ వెంకటేశ్వరరెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ సాంటి నాగార్జునరెడ్డి, పార్టీ నాయకులు నరాల రామచంద్రుడు, ఉప్పలపాటి దానం, జిల్లెల గాలిరెడ్డి, నరాల వెంకటనారాయణ, మేకల కాశయ్య, తాళ్లూరి సాయికృష్ణ, వల్లెల ఈశ్వరరెడ్డి, చేతు నరసింహారావు పాల్గొన్నారు.

**పుల్లలచెరువు:** సీఎం జగన్‌మోహన్ రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మండల కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కోమరోలు సచివాలయ పరిధిలో ఈవోఆర్డీ శర్‌బాబు అధ్యక్షతన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. రాములు, రఘు, వెంకటేశ్వర్లు, పంది వెంకటేశ్వర్లు, ఉన్నవనారాయణ, వేముల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**కొనకనమిట్ల:** మండలంలోని రేగుమానిపల్లిలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ.. గ్రామస్తులకు డీబీటీ, నాన్ డీబీటీ రూపంలో రూ.13 కోట్ల లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. సంక్షేమ లబ్ధి బోర్డు, వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్ బోయిన వెంకటేశ్వర్లుయాదవ్, ఎంపీపీ మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ ఏడుకొండలు, ఎంపీటీసీ యద్దనపూడి చిన్నమ్మి, జేసీఎస్ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి, నోడల్ అధికారి జనార్దన్, స్థానిక నాయకులు గాయం వెంకటేశ్వరరెడ్డి, దొడ్డా ప్రసాదరెడ్డి, గాయం ఆదిలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

**మార్కాపురం టౌన్:** పట్టణంలోని 13, 14 వార్డుల్లో 8వ సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ.. సచివాలయ పరిధిలో 5801 మందికి డీబీటీ, నాన్ డీబీటీ రూపంలో 44.01 కోట్ల లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. చెన్నరాయునిపల్లిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ 2 అంజమ్మ శ్రీనివాసులు, డీఈ సుభానీ, కౌన్సిలర్లు బుర్రి ఎల్లమ్మ, ఫాతిమా షెక్షా, మైనార్టీ విభాగం అధ్యక్షుడు ఉస్మాన్, జేసీఎస్ కన్వీనర్ పత్తి రవిచంద్ర, నాయకులు కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.


కంభంలో బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు


పెద్దదోర్నాల: ఆవిష్కరిస్తున్న నాయకులు


మార్కాపురంలో బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఇస్మాయిల్ తదితరులు


వద్దిపాడులో బోర్డును ప్రారంభిస్తున్న నేతలు


సమావేశానికి భారీగా హాజరైన ప్రజలు

# ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలి


గిద్దలూరు: మాట్లాడుతున్న డాక్టర్ మహబూబ్ షరీఫ్


మార్కాపురంలో ర్యాలీలో పాల్గొన్న జిల్లా వైద్యశాల సిబ్బంది

**బేస్తవారిపేట:** ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని బేస్తవారిపేట పీహెచ్‌సీ వైద్యాధికారి పృథ్వీరాజ్ అన్నారు. శుక్రవారం బేస్తవారిపేటలో ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. హెచ్‌ఐవీ వైరస్ సురక్షితంకాని లైంగిక సంబంధాలు, కలుషితమైన, శుభ్రపరచని సిరంజిలు, కలుషితమైన రక్తం ఎక్కించడం, హెచ్‌ఐవీ సోకిన తల్లి నుంచి పుట్టేబిడ్డకు సంక్రమిస్తుందన్నారు. ఈ వైరస్ వలన రోగనిరోధక శక్తి తగ్గిపోతుందన్నారు. ప్రతి గర్భిణీ తప్పనిసరిగా హెచ్‌ఐవీ పరీక్ష చేయించుకోవాలని కోరారు. సీహెచ్‌ఓ హబీబ్‌ఖాన్, హెల్త్ సూపర్‌వైజర్లు, సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

**రోగనిరోధక శక్తి దెబ్బతీసే హెచ్‌ఐవీ**

**గిద్దలూరు రూరల్ :** స్థానిక కోటగడ్డ వీధిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌డే సందర్భంగా ప్యానల్ న్యాయవాదుల ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. డాక్టర్ షేక్ మహబూబ్ షరీఫ్ మాట్లాడుతూ సహజ సిద్ధమైన రోగనిరోధక శక్తిని క్షీణింపచేయడం ద్వారా వచ్చే వ్యాధుల లక్షణాల సముదాయాన్నే ఎయిడ్స్ అంటారన్నారు. డాక్టర్ ఉమా మహేశ్వరి, డాక్టర్ జుబేద్, ప్యానెల్ న్యాయవాదులు రవిప్రకాష్‌బాబు, పోలయ్య, పిచ్చయ్య యాదవ్ పాల్గొన్నారు.

**ఎయిడ్స్‌ను నివారిద్దాం**

**మార్కాపురం:** సమాజం నుంచి ఎయిడ్స్ వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.సుబ్బారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భముగా హ్యాండ్స్ ఆఫ్ కంఫాషన్(హెచ్‌ఓసీ) సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణ నుంచి కంభం బస్టాండు మీదుగా జిల్లా వైద్యశాల వరకు ర్యాలీ నిర్వహించారు. తమ సంస్థ ద్వారా 7 మండలాల్లో ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని ప్రాజెక్టు మేనేజర్ ఐజక్ బాబు తెలిపారు. అనంతరం హెచ్‌ఐవీ బాధితులకు పౌష్టికాహారం అందించారు. కార్యక్రమంలో డాక్టర్లు సాయికిరణ్, హర్షవర్ధన్, కోర్టు సిబ్బంది వల్లీనాథ్, ఎఆర్‌టి సిబ్బంది పోతురాజు, వెంకటేశ్వర్లు, ఎం.రామారావు తదితరులు పాల్గొన్నారు.

- జార్జి ఫార్మసీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో హెచ్‌ఐవీపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ ఆదిమూలపు సతీష్, ప్రిన్సిపాల్ డాక్టర్ వై.రాజా జయరావు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.
- వాసవీ విద్యానికేతన్ ప్రిన్సిపాల్ కె.రంగయ్య ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. హెచ్‌ఐవీ లోగో ఆకారంలో విద్యార్థులు మానవహారంగా ఏర్పడి అవగాహన కల్పించారు.

**పొదిలి:** ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో బాధిత కుటుంబ సభ్యులకు నిత్యావసర సరుకులను శుక్రవారం పంపిణీ చేశారు. మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బియ్యంతో పాటు, ఇతర నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు కల్లం సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు బండి అశోక్, షేక్.నూర్జహాన్, జాయింట్ సెక్రటరీ భూమా సుమంత్, డైరెక్టర్లు కాటూరి వెంకట నారాయణ, యక్కలి శేషగిరిరావు, ఎద్దు నగేష్, రోటీ యస్దాని, షేక్.బాజీ కరీముల్లా, డాక్టర్ బాసంతి, శ్రవణ్, హనుమంతు, కుమారి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**తర్లుపాడు:** శుక్రవారం వరల్డ్ ఎయిడ్స్ డేను పురస్కరించుకుని మండలంలోని లింగారెడ్డికాలనీ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం షేక్ మౌలాలీ ఆధ్వర్యంలో చిత్రాలతో ప్రదర్శన నిర్వహించారు. రెడ్ రిబ్బన్ సింబల్ చిత్రాలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# కల్యాణ మండపం ప్రారంభం

**బేస్తవారిపేట:** స్థానిక చిన్న కంభం రోడ్డులోని కాశీ చంద్ర మౌళీశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో సన్నిధి శ్రీనివాసులు, ధర్మపత్ని విజయలక్ష్మీదేవి రూ.2 కోట్లతో ఏర్పాటు చేసిన కల్యాణ మండపాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఉదయం వాస్తు, చండీ హోమాలు, రుద్రహోమం, లక్ష్మీగణపతి, సుదర్శన, దేవతా హోమాలు వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. మధ్యాహ్నం కాశీచంద్రమౌళీశ్వరస్వామి, జ్ఞానప్రసనాంబ అమ్మవార్ల శాంతి కళ్యాణం జరిపించారు. వైఎస్సార్ సీపీ నాయకులు కామూరి రమణారెడ్డి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే పిడితల సాయికల్పనారెడ్డి, మాజీ ఎంపీపీ కామూరి శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ బీవీ రాజయ్య, ఎంపీడీఓ టి. పార్వతి, తహసీల్దార్ డీబీవీ వరకుమార్, ఎస్సై బి. నరసింహారావు పాల్గొన్నారు.


కల్యాణ మండపాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే సాయికల్పనారెడ్డి

# 3 వేల మంది చిన్నారులకు ఉచిత నేత్ర పరీక్షలు

**మార్కాపురం:** పట్టణంలోని వివిధ విద్యాసంస్థల్లో చదువుతున్న చిన్నారులకు లోచన్ నేత్ర, దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్యపరీక్షలు నిర్వహించినట్లు వ్యవస్థాపకులు డాక్టర్ ఎన్ ఫణీంద్రారెడ్డి శుక్రవారం తెలిపారు. నవంబర్‌లో పట్టణంలోని చైతన్య, సాయిబాలాజీ, సాయి చైతన్య స్కూళ్లలో 3 వేల మందికి పైగా విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించినట్లు వివరించారు. ఇందులో 400 మంది విద్యార్థులకు దృష్టి లోపం ఉన్నట్లుగా గుర్తించామన్నారు. డిసెంబర్‌లో మరికొన్ని పాఠశాలల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి ఉచిత పరీక్షలు చేస్తామని పేర్కొన్నారు.


నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ ఫణీంద్రారెడ్డి

# గిరిజనాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**యర్రగొండపాలెం:** గిరిజనులను అభివృద్ధి చేయడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన గిరిజనులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ కార్యక్రమంలో మాట్లాడారు. గిరిజనులకు అటవీ హక్కుల చట్టం కింద వ్యవసాయ భూములను పంపిణీ చేశామన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి.. బ్యాంకులో రుణాలు కూడా ఇప్పిస్తున్నారన్నారు. వెంకటాద్రిపాలెం గ్రామంలో రూ. 14.65 లక్షలతో చెంచు కమ్యూనిటీ హాల్ నిర్మించామని, తుమ్మలబైలు, ఇష్టకామేశ్వరి చెంచుగూడెంలలో 18 మందికి రూ. 2.52 లక్షలతో తోపుడు బండ్లకు ఆర్థిక సహాయం చేశామని చెప్పారు. 90 శాతం సబ్సిడీపై 26 3మంది గిరిజనులకు రూ. 2కోట్లు విలువ చేసే పవర్ ట్రిల్లర్, తైవాన్ స్ప్రేయర్లను పంపిణీ చేశారు. జిల్లా గిరిజనాభివృద్ధి శాఖాధికారి పి.జగన్నాథం, హెచ్‌వో పి.ఆదిరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపీపీలు దొంతా కిరణ్‌గౌడ్, కందుల వెంకటయ్య, జెడ్పీటీసీలు చేదూరి విజయభాస్కర్, యేర్వ చలమారెడ్డి, మండల కన్వీనర్లు కె.ఓబులరెడ్డి, జి.రమణారెడ్డి, ఎస్.పోలిరెడ్డి, సయ్యద్ జబీవుల్లా, సయ్యద్ షాబీర్‌బాష, కె.జయరావు, పి.రాములునాయక్, సర్పంచ్‌లు అరుణాబాయి, సుబ్బారెడ్డి, డి.రసూల్, మేడగం వెంకటరెడ్డి పాల్గొన్నారు.


గిరిజనులకు స్ప్రేయర్లను పంపిణీ చేస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే కేపీ పరామర్శ

**పొదిలి రూరల్:** పొదిలి పట్టణంలోని పడమటిపాలేనికి చెందిన షేక్ గౌస్‌బాషా అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందాడు. ఆయన మృతదేహానికి మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి శుక్రవారం నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అలాగే కొద్ది రోజుల క్రితం బుడంగంట్ల నారాయణ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, ఫిరోజ్, రోటీ బ్రదర్స్, యక్కలి శేషగిరిరావు తదితరులు ఉన్నారు.


గౌస్‌బాషా మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేపీ

### అంకితభావంతో పనిచేస్తే ప్రత్యేక గుర్తింపు

**తర్లుపాడు:** అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని ఎంపీడీఓ ఎస్.నరసింహులు పేర్కొన్నారు. మండలంలో గత మూడేళ్లుగా ఈఓఆర్డీగా పనిచేస్తున్న అమరేశ్వరరావు పదవీ విరమణ సందర్భంగా ఎంపీడీఓ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, ఎంఈఓ డి.సుజాత, ఏపీఎం పిచ్చయ్య, పీఆర్ ఏఈ శ్రీనివాసరెడ్డి, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైస్ ఎంపీపీ కె.సుజాత, పంచాయతీ సెక్రటరీలు, ఈఓఆర్డీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

**కంభం:** ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని ఎంపీడీఓ ప్రసాద్‌బాబు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఉదయం అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆడుదాం ఆంధ్రా, కులగణన సర్వే, విక్షితభారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాలపై చర్చించారు. తహసీల్దార్ శైలేంద్రనాథ్, మండల విద్యాశాఖాధికారి మాల్యాద్రి, తురిమెళ్ళ వైద్యాధికారి అక్తర్ రసూల్ పాల్గొన్నారు.

### 3న కంభం చెరువుపై కార్తీక వన భోజనాలు

**కంభం:** కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో చారిత్రాత్మక కంభం చెరువుకట్టపై ఈనెల 3వ తేదీ ఆదివారం కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంఘ అధ్యక్షుడు బైరపునేని కొండయ్య శుక్రవారం తెలిపారు. అంతా తప్పక హాజరుకావాలని కోరారు.

### బిల్లులు తీసుకోవడం మరవొద్దు

**కంభం:** రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో, ప్రజలు వస్తువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని వినియోగదారుల సంఘం అధ్యక్షుడు నరసింహులు అన్నారు. యల్‌కోట జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో శుక్రవారం వినియోగదారుల అవగాహన సమావేశం నిర్వహించారు. హెచ్‌ఎం బీవీ రామక్రిష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### 295 మందికి వైద్య పరీక్షలు

**కొమరోలు:** మండలంలోని గుండ్రెడ్డిపల్లె గ్రామంలో శుక్రవారం డాక్టర్ బ్రహ్మానందరెడ్డి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. 295 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లుగా డాక్టర్ బ్రహ్మానందరెడ్డి తెలిపారు. కంటి ఆపరేషన్ల కోసం 54 మందిని, ఈఎన్‌టీ ఆపరేషన్ల కోసం 7, జనరల్ సర్జరీల కోసం 5, ఆర్థోకు నలుగురు, గైనిక్ కోసం 9 మందిని ఎంపిక చేశారు.

### ఉత్తమ ఫలితాలు సాధించాలి

**ముండ్లమూరు:** విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఒంగోలు పాఠ్యపుస్తకాల డిపో మేనేజర్ వైవీ శివాజీ తెలిపారు. స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. ఎంఈఓ వెంకటేశ్వర్లు, పలువురు ఉపాధ్యాయులున్నారు.

### వైభవంగా గంధ మహోత్సవం

**పొదిలి రూరల్:** పొదిలి మండలంలోని మదాలవారిపాలెంలో నాసర్ మహమ్మద్ వలి గంధ మహోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. కులమతాలకు అతీతంగా భక్తులు ఉరుసు ఉత్సవంలో పాల్గొన్నారు. ప్రతి ఇంటి నుంచి జెండాలతో ఊరేగింపుగా దర్గాకు చేరుకుని నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. పొదిలి నుంచి ముస్లింలు ప్రత్యేక వాహనంలో గంధం తీసుకొచ్చి దర్గాలో సమర్పించారు. వైఎస్సార్ సీపీ, టీడీపీ నేతల ఆధ్వర్యంలో విద్యుత్ ప్రభలపై సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. సీఐ రాఘవేంద్ర ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

### అన్నదానం ప్రారంభించిన తహసీల్దార్

**పొదిలి:** స్థానిక నిర్మమహేశ్వరస్వామి ఆలయంలో సకల మాలాధారణ స్వాములకు దీక్షలో ఉన్న రోజుల్లో అన్నదానం జరుగుతుంది. శుక్రవారం వీఆర్‌ఓ కిలారి సుబ్బారావు తన కుమారుడు నరేంద్ర(ఎన్‌ఆర్‌ఐ) పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేశారు. తహసీల్దార్ అశోక్ కుమార్‌రెడ్డి అన్నదానం ప్రారంభించారు. అనంతరం తహసీల్దార్‌ను సేవా సమితి ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో గురుస్వాములు ఎస్.వెంకటేశ్వరరెడ్డి, మీగడ ఈశ్వరరెడ్డి, అంబవరపు నారాయణరెడ్డిపాల్గొన్నారు.

### వ్యాస రచనలో విద్యార్థుల ప్రతిభ

**మార్కాపురం టౌన్:** పర్యావరణంపై అవగాహన అంశంపై టాటా బిల్డింగ్ కంపెనీ నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో సాయిబాలాజీ స్కూల్ విద్యార్థులు బహుమతులు సాధించినట్లు డైరెక్టర్ కరస్పాండెంట్ పి.ప్రకాష్‌రావు శుక్రవారం తెలిపారు. జూనియర్ విభాగంలో సుహానా కౌసర్, ఎం అనూష, డి.సమీర, సీనియర్ విభాగంలో కె.చైతన్య, ఎస్‌కే అస్లాం అబీద్ ఆలీ, ఎం.లాస్యప్రియ బహుమతులు సాధించారు. వీరిని శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్‌డీ మస్తాన్‌వలి, ఉపాధ్యాయులు అభినందించారు.

### మాగుంట సుబ్బరామ రెడ్డికి మంత్రి నివాళి

**యర్రగొండపాలెం:** మాజీ ఎంపీ మాగుంట సుబ్బరామ రెడ్డి చిత్రపటానికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పూలమాల వేసి నివాళులర్పించరు. శుక్రవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తి రెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి, సయ్యద్ జబీవుల్లా, షాబీర్‌బాష, పి.రాములునాయక్, కె.జయరావు, సర్పంచ్ అరుణాబాయి, డి.రసూల్ పాల్గొన్నారు.

### జంకెపై దుష్ప్రచారం తగదు

**మార్కాపురం:** వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డిపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆ పార్టీ మైనార్టీ నాయకుడు సయ్యద్ గౌస్ మొహిద్దీన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జంకె పార్టీని వీడుతున్నారనే ప్రచారంలో వాస్తవం లేదని తెలిపారు. ఆయన అధిష్టానం ఆదేశాల ప్రకారం, నిజాయితీగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని స్పష్టం చేశారు.

### స్వాములకు అన్నదానం

**పెద్దదోర్నాల:** మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో 41 రోజుల పాటు నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం ప్రారంభించారు. జనవరి 11 వరకు సద్వినియోగ పరుచుకోవాలని పేర్కొన్నారు. ఆలయ ధర్మకర్త బొగ్గరపు మణికంఠ చంద్రశేఖర్ కుమారుడు బొగ్గరపు మణి, బ్రహ్మానందరెడ్డి, సుబ్బనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25431
మార్కాపురం డివిజన్
99516 02963 (మార్కాపురం)
99122 25435 (గిద్దలూరు)
Office mail : sakshiongads@gmail.com